TGTEL/26/A1984 VISION PRABHA

# విజన్ ప్రభ

తెలుగు దినపత్రిక

Published from . హైదరాబాద్..నల్గొండ. సూర్యపేట. రంగారెడ్డి. విజయవాడ. గుంటూరు.

గురువారం ఏప్రిల్ 16, 2026 | ఎడిటర్. తూనం.వెంకటేశ్వర రావు. | సంపుటి:1 సంచిక:23 | పేజీలు 4






## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్ భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

సీఎం రేవంత్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఈ భేటీలో చర్చిస్తున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీ, పదవీకాలం ముగిసిన కార్పొరేషన్ ఛైర్మన్ల రెన్యూవల్‌పై చర్చించారు. సీనియర్ నేత జీవన్‌రెడ్డి పార్టీ మార్పు, జగిత్యాల నియోజకవర్గంలో పరిణామాలపై కూడా ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. మంత్రులపై, ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఈ భేటీలో చర్చించారు. సీఎం నివాసంలో ఈ భేటీ కొనసాగుతోంది.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

■ శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం

■ ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు



వాషింగ్టన్,ఏప్రిల్15 :

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## ఈ నెల 20న సీఎం రేవంత్ కాళేశ్వరం పర్యటన



హైదరాబాద్: ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. అనంతరం సరస్వతి నది అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.




2 లో

## వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

» కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .

కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ సెగలు

» నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం

» తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు

» నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు

2 లో

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ

దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి.



## పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి

- తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయడం నా అదృష్టం
- కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరంగా పాటుపడతా
- చంద్రగిరి నా జీవితంలో టర్నింగ్ పాయింట్
- మంత్రి లోకేశ్ వెల్లడి

2 లో

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .

తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## జీహెచ్‌ఎంసీ పరిధిని ఎవరిని అడిగి పెంచారు?: ఎంపీ కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగానే సీట్ల పెంపు జరుగుతుందని భాజపా రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. 543లో మహిళా రిజర్వేషన్లను పెంచమనడం అంటే ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలనే కుట్రేనని అన్నారు.



2లో..

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

- ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత

వికారాబాద్,హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .

వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు.



2లో..

నిజామాబాద్ మార్కెట్ యార్డుపై..

## పసుపు రైతుల దాడి



నిజామాబాద్ మార్కెట్ యార్డుపై పసుపు రైతులు దాడికి దిగారు. బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేస్తూ పసుపు ధర తగ్గిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో ఒక ధర ఉంటే..



2లో..

## వైఎస్ జగన్ మాజీ సిపిఆర్‌వో శ్రీహరి అరెస్ట్

» సిఎంకు వ్యతిరేకంగా తపపుడు పోస్టులు పెట్టడంపై కేసు

» అరెస్ట్‌ను ధృవీకరించిన వైసిపి నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .

వైఎస్ జగన్ మాజీ సీపీఆర్‌వో పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో శ్రీహరి తప్పుడు పోస్టులు పెట్టించారనే ఆరోపణలు వచ్చాయి. చంద్రబాబు చేతిలో కత్తిపెట్టి యానిమేషన్ పోస్టింగ్‌లు చేసినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందడంతో చిత్తూరు జిల్లాలో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులోనే బుధవారం శ్రీహరిని తాడేపల్లిలోని నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. ఆయన మొబైల్,

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

- యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే
- డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం
- మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు
- రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .



2 లో

తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు.



2లో..

## మోడీ మహిళలకు అతిపెద్ద కానుక

- మహిళా బిల్లుతో వారికి పెద్దపీట
- వరంగల్ నారీ శక్తి వందన్ అధినియంలో రామచంద్రరావు

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ

ప్రధాని మోడీ సుపరిపాలనలో వరంగల్ లో మునుపెన్నడూ చూడని అపూర్వమైన అభివృద్ధి జరుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ జరుగుతోందన్నారు. 'పీఎం మిత్ర' టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కావచ్చున్నారు. ఈ ప్రాంత ప్రగతికి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులే అందుకు నిదర్శనం అన్నారు. అలాగే మహిళా రాజకీయ సాధికారతకు బాటలు వేస్తూ మోదీ సర్కార్ తీసుకువచ్చిన చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం'

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం
- మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం
- రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం
- లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు
- మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ ) .



తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు.

మిగతాది 2లో

## దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ సెగలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ పక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

## వైఎస్ జగన్ మాజీ సిపిఆర్‌వో శ్రీహరి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పూడి శ్రీహరి సీపీఆర్‌వోగా పనిచేశారు.. ఆయన ప్రస్తుతం వైసిపి మీడియా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. పార్టీ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు వైసిపి తెలిపింది. ఉదయం తాడేపల్లిలోని శ్రీహరి ఇంటికి వచ్చిన పోలీసులు సోదాలు చేసి.. ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకుని శ్రీహరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పూడి శ్రీహరిని చిత్తూరు జిల్లా కుప్పం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో అరెస్ట్ చేసినట్లు మాజీ మంత్రి అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. చిత్తూరు 2 టౌన్ సీఐ పూడి శ్రీహరిని దౌర్జన్యంగా తీసుకెళ్లారని.. ఈ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాను అన్నారు. పూడి శ్రీహరి గతంలో పలు మీడియా సంస్థల్లో పనిచేశారు.. అనంతరం 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ పాదయాత్ర చేసిన సమయంలో శ్రీహరి కీలకంగా వ్యవహరించారు. మీడియాకు సంబంధించిన వ్యవహారాల ను శ్రీహరి చక్కదిద్దారు. అలాగే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రపై అడుగడుగునా అంతరంగం పేరుతో ఓ పుస్తకాన్ని కూడా రాశారు. 2019 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆయనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సీపీఆర్‌వోగా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత శ్రీహరికి వైసిపి మీడియా విభాగం బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం శ్రీహరి మీడియా విభాగం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు.

## జీహెచ్‌ఎంసీ పరిధిని ఎవరిని అడిగి పెంచారు?: ఎంపీ కె.లక్ష్మణ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. మోదీకి పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేకపోతున్నారని, డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు.

"జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలి. అలా అయితే, జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ ముందున్నాయి. రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదనలు చేస్తున్నారు. దీనిని వెనక్కి తీసుకోవాలి. ఎస్సీ,ఎస్టీ వాటా అడ్డుకోవడానికి, మహిళల అవకాశాలను దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారా? డబ్బున్న వాళ్లకి ఓటు విలువ ఎక్కువ అనేలా రేవంత్ చేసిన ప్రతిపాదన హాస్యాస్పదంగా ఉంది. జీహెచ్‌ఎంసీ పరిధిని ఎవరిని అడిగి పెంచారో సమాధానం చెప్పాలి.

జనాభాతో సంబంధం లేకుండా నియోజకవర్గాల పెంపు జరుగుతుంది. పార్లమెంట్‌లో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉంది.. నియోజకవర్గాల పెంపు తర్వాత కూడా 24 శాతం ఉంటుంది. యూపీ, తెలంగాణ అన్ని రాష్ట్రాలను భాజపా సమంగా చూస్తుంది. నేను తెలంగాణ వాడిగా రాష్ట్రం కోసం దేశం కోసం పనిచేస్తా"అని లక్ష్మణ్ తెలిపారు.

### నిజామాబాద్ మార్కెట్ యార్డుపై..

## పసుపు రైతుల దాడి

మొదటి పేజీ తరువాయి

ఆఫ్ లైన్ ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ అధికారుల తీరుపై మండిపడ్డ రైతులు.. ఆఫీస్ పై దాడి చేశారు. మార్కెట్ అధికారులను ఘెరావ్ చేశారు. కుర్చీలు, అద్దాలు ధ్వంసం చేశారు. మార్కెట్ లో బహిరంగవేలం ద్వారా జరుగుతున్న కొనుగోళ్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే..బుధవారం(ఏప్రిల్15) నిజామాబాద్ మార్కెట్ యార్డుకు భారీగా పసుపు అమ్మకానికి వచ్చింది. దాదాపు 50 వేల బస్తాల పసుపును రైతులు మార్కెట్ కు తీసుకొచ్చారు. ఆన్ లైన్ లో క్వింటాల్ పసుపు ధర రూ 16వేలు ఉండగా.. బహిరంగ వేలం ద్వారా క్వింటాల్ పసుపును మూడు వేలు తగ్గించి రూ. 13వేలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆఫ్ లైన్ కొనుగోళ్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

మొదటి పేజీ తరువాయి

మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి

మొదటి పేజీ తరువాయి

పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుం టాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని అన్నారు. అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం అని అన్నారు. ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్దాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలని అన్నారు.

## మోడీ మహిళలకు అతిపెద్ద కానుక

మొదటి పేజీ తరువాయి

పట్ల వరంగల్ ప్రజలు అమితమైన హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోదీ కి తెలంగాణ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వరంగల్‌లోని నారీమణులతో కలిసి చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' విజయోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం.. నవ భారత రాజకీయ ముఖచిత్రాన్ని శాశ్వతంగా మార్చబోతున్న ఒక సువర్ణాధ్యాయం అని అన్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీధి విక్రయదారులకు టీ స్టాల్స్ పంపిణీ చేయడం జరిగింది. పట్టణ ఆర్థిక వ్యవస్థలో, ప్రజలకు నిత్యావసరాలను వారి ముంగిటకే చేరువ చేయడంలో వీధి విక్రయదారుల పాత్ర అత్యంత కీలకం. వీరి కష్టాన్ని గుర్తించిన మోడీ 'పీఎం స్వనిధి' పథకం ద్వారా వారి జీవనోపాధికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. పథకం కింద వరంగల్ అత్యధిక లబ్ది పొందడం.. పేదలు, శ్రమజీవులు మరియు చిరు వ్యాపారుల సంక్షేమం పట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. వరంగల్ పర్యటన నిమిత్తం వరంగల్ విచ్చేసినఅధ్యక్షుడికి బీజేపీ కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి బీజేపీ కార్యకర్త హృదయంలో వరంగల్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 1984లో దేశవ్యాప్తంగా మన పార్టీ కేవలం రెండు స్థానాలు గెలుచుకున్నప్పుడు, అందులో ఒక చారిత్రాత్మక విజయం వరంగల్ గడ్డపై జంగారెడ్డి రూపంలో నమోదైందని అన్నారు. ఆనాటి ఆ చారిత్రక ఘట్టం నేటికీ తరతరాల కార్యకర్తలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. తెలంగాణలో కమలవికాసానికి, పార్టీని మరింత విస్తరించాలనే మన దృఢ సంకల్పాన్ని ఇది మరింత బలపరుస్తోందని అన్నారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

## పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హౌస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. ÷లంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

మొదటి పేజీ తరువాయి

పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

## డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త కోణం

### - కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు ఆర్థిక బంధం

మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రరోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

## గోదావరి జలాల వినియోగంపై యాక్షన్ ప్లాన్

### - రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళికలు
### - సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో చంద్రబాబు ఆదేశం

పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాల్వల ద్వారా తరలించి.. వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ కాల్వలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్-1 పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఈమేరకు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని.. హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఏప్రిల్ 1 నాటికి 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉందని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతి పేరులోపై స్పష్టత

ఏపీ రాజధాని అమరావతి పేరుపై స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక నుంచి అన్ని అధికారిక నోట్‌లు అమరావతి ఇంగ్లీషులో చివరన టిఐ పేరుతోనే ఉండాలని స్పష్టం చేశారు. కొందరు టిఐ బదులు టిహెచ్‌ఐ అని రాయడాన్ని తప్పుబట్టారు. అమరావతిని ఇంగ్లీష్‌లో రాసేటప్పుడు చివరిలో టిహెచ్‌ఐ కి బదులుగా టిఐ ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 లక్షల కోట్లు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

# విదేశీ పర్యాటకునితో మంత్రి జూపల్లి ముచ్చట

**• హైదరాబాద్ ఆతిథ్యంపై ఆరా.. చౌమొహల్లా ప్యాలెస్‌లో ఆసక్తికర సన్నివేశం**

ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

చారిత్రక చౌమొహల్లా ప్యాలెస్‌లో బుధవారం ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్యాలెస్ సందర్శనకు వచ్చిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బ్రిటన్ నుంచి వచ్చిన ఓ పర్యాటకుడు తారసపడ్డారు. దీంతో మంత్రి సదరు విదేశీయుడితో ముచ్చటించారు. హైదరాబాద్ పర్యటన ఎలా సాగుతోందని మంత్రి ఆయనను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఇంకా ఏయే ప్రదేశాలు చూశారని వాకబు చేయగా.. ఇప్పటికే తాము కుతుబ్‌షాహీ సమాధులను దర్శించుకున్నట్లు ఆ పర్యాటకుడు బదులిచ్చారు. భాగ్యనగర ఆతిథ్యం ఎలా ఉంది? ఇక్కడి రుచికరమైన వంటకాలు నచ్చాయా? అని మంత్రి వాకబు చేశారు. పర్యాటకుల నుంచి లభించే సలహాలు, సూచనల ఆధారంగా రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల వద్ద సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది, విదేశీ పర్యాటకులకు గమ్యస్థానంగా మారుస్తామని ఆయన పునరుద్ఘాటించారు. 75మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి మార్కెట్ యార్డ్ లలో గత రెండు సంవత్సరాలలో చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి తుమ్మల మార్కెట్ యార్డ్ లలో జీరో బిజినెస్ జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు గడ్డిఅన్నారం మార్కెట్ లో చేపట్టిన 'ఞ' ×త్వతీటవతీవఅఏవ పై మంత్రికి వివరించిన అధికారులు కోహెడ మార్కెట్ పనులకు సంబంధించిన డిజైన్ల రూపకల్పన, టెండర్లను నిర్ధిష్ట కాలపరిమితి పెట్టుకొని ముందుకు వెళ్లాలన్న మంత్రి తుమ్మల ప్రయోగాత్మకంగా చేపట్టిన రూఫ్ టాప్ సోలర్ల నిర్మాణ ప్రగతి పై ఆరాతీసిన మంత్రి తుమ్మల ధాన్యం కొనుగోళ్లను సంబంధించి అవసరమైనన్ని టార్పలిన్ లు, తేమ కొలమాని, ఆరబెట్టే యంత్రాలు సిద్ధం చేయాలని ఆదేశించిన మంత్రి తుమ్మల హైదరాబాద్ ఏప్రిల్ 15 జన తెలంగాణ సచివాలయంలో మార్కెటింగ్ మరియు మార్క్ ఫెడ్ అధికారులతో, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమగ్ర సమీక్ష నిర్వహించారు.



మార్కెటింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నీ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మార్కెట్ రుసుము వసూళ్లను పారదర్శకంగా సమర్ధవంతంగా చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. అదేవిధంగా రూ 568.50 కోట్లు గత రెండు సంవత్సరాలలో, మార్కెటింగ్ యార్డ్ లలో 630 అభివృద్ధి పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిలో 128 కోట్లు విలువైన 113 పనులు పూర్తయినట్లు తెలిపారు. ఈ సందర్భములో మంత్రి మాట్లాడుతూ, ఇంకా కొన్ని చోట్ల జీరో బిజినెస్ జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వస్తుందని, దీని పట్ల కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జీరో బిజినెస్ చేసే ట్రేడర్ల లైసెన్సు రద్దు చేయడానికి ఉపేక్షించవద్దని, అదేవిధంగా దీనికి ఎవరైనా అధికారులు సహకరిస్తే క్రమశిక్ష చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని, వాటి పురోగతిని రోజు వారి సమీక్షించేటందుకు వీలుగా ఒక డాష్ బోర్డు ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. మార్కెట్ యార్డ్ లకు వచ్చే రైతులకు సౌకర్యం కల్పించే పనులను ప్రాధాన్యత పాతిపదికన చేపట్టాలని అదేవిధంగా, పంట ఉత్పత్తులు రక్షించే విధంగా చేపట్టే పనులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా సూచించారు. మార్కెటింగ్ డిపార్ట్మెంట్ లో ఇంజనీరింగ్ విభాగములో అవసరమైతే మరికొంత మందిని వేరే శాఖల నుండి డిప్యూటేషన్ పై తీసుకొనే అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా సెక్రటరీగారిని మంత్రి కోరారు. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్ ' సాఫ్ట్ వేర్ ల ద్వారా మార్కెట్ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. మంత్రి స్పందిస్తు ఒక సీజన్ లో అమలు చేసిన తరువాత, ఆశాజనక ఫలితాలు ఉంటే, అన్నీ మార్కెట్ యార్డ్ కమిటీలను " డిజిటలైజేషన్ చేసి జీరో బిజినెస్ ను ఆరికట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల అభివృద్ధి, నిర్వహణకు అవసరమైన బడ్జెట్ ల ప్రభుత్వం సమయానికి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కోహెడ పండ్ల మార్కెట్ ను సంబంధించి ఎంపిక చేసిన ప్రదేశంలో సర్వే పూర్తయిందని, పనులను చేపట్టడానికి టెండర్ల ప్రక్రియ త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులైనా కోహెడ మార్కెట్ పనులైనా, ప్రతీది నిర్ధిష్ట కాలపరిమితి పెట్టుకొని దాని ప్రకారం రోజువారీ, ప్రగతి సమీక్షించుకొంటూ ముందుకు వెళ్తే తప్ప పనులు మనం అనుకొన్న సమయంలో పూర్తికావని కాబట్టి అధికారులు అందరూ ప్రతీ పనికి, ప్రారంభతేది, గడువు తేది నిర్ధారించుకొని ముందుకు వెళ్ళాలని నిర్దేశించారు. నాబార్డ్ ద్వారా 5 సంవత్సరాల సమగ్ర నిర్వహణలో వ్యవసాయ మార్కెట్ కమిటీల అంతటా విద్యుత్ బిల్లుల తగ్గించడానికి గ్రిడ్ ను అను సందిస్తూ సోలార్ రూప టాప్ ప్యానెల్ ల ద్వారా విద్యుత్పత్తి అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఇప్పటికే ఈ దిశలో ప్రయోగాత్మకంగా 4 మార్కెట్ యార్డ్ లలో చేపట్టిన పనుల పురోగతి పై ఆరాతీశారు. దీనికి అధికారులు సమాధానమిస్తూ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని జులై చివరి కల్ల సోలార్ ప్యానెళ్ళు నిర్మించి విద్యుత్ ఉత్పాదన చేసే విధంగా చర్యలు తీసుకొన్నట్లు పేర్కొన్నారు. పంటల కొనుగోళ్లు :- గత ఖరీఫ్ లో చేపట్టిన ప్రత్తి కొనుగోళ్లు పూర్తయిందని ప్రస్తుతం మార్కెట్ లలో మిర్చి అధికమొత్తంలో వస్తుందని, రైతులకు మంచి ధర దక్కేటందుకు అన్నీ చర్యలు తీసుకొంటున్నట్లు మార్కెటింగ్ డైరెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు కూడా ప్రభుత్వం ఆరంభించనున్నందున కొనుగోళ్లకు అవసరమైన సామగ్రి అన్నీ కొనుగోళ్ళ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా టర్పాలిన్ లు, తేమ శాతం కొలిచే పరికరాలు, క్లీనింగ్ డ్రైయర్లు అవసరమైనన్ని సిద్ధంగా ఉంచాలని కోరారు. మొక్కజొన్న కొనుగోళ్లకు సంబంధించి మార్కఫెడ్ అధికారులు కొనుగోళ్ళ కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యం పటిష్ట చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్ళ కేంద్రాలకు తీసుకువచ్చే రైతుల ఉత్పత్తులను పరిరక్షించే విధంగా ముందుగా మార్కెట్ యార్డ్ లలో కొనుగోలు సెంటర్ల ఏర్పాటు చేయాలని, అదే విధంగా రైతుల వద్ద నుండే సేకరించే మొక్కజొన్నకు సంబంధించిన మొత్తాన్ని రైతుల ఖాతాలకు విడుదల చేసేటందుకు, ముఖ్యమంత్రి గారి అనుమతితో నిధులు సమకూరుస్తామని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సురేంద్ర మోహన్ ఐఏఎస్, కార్యదర్శి గారితో పాటు మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, మార్కఫెడ్ మానేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి.. ట్రాఫిక్ రూల్స్ పాటించండి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖూం యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు మరియు సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు . విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా, పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ,, 2001 సమయంలో మా నాన్నగారు ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని



దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు మరియు అధికారులు చెబుతున్నట్లుగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాం. మరో రోడ్డు ప్రమాద బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ "నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ, కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను."ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ,, తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ-× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ జు. శ్రీధర్, ఖూం యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్

● 8వ విడతగా ఏప్రిల్ 15 నుండి 5 రోజుల పాటు నీటి సరఫరా

ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి-83, డి-86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?యాసంగి సీజన్‌కు సంబంధించి



ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న , ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. ?సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ, కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి, పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఆ ప్రకటనలో

## ఉద్యమకారుడు నాగరాజుకు దళిత రత్న గౌరవం



కోదాడ ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

కోదాడ ఎస్సీ వర్గీకరణ మలిదశ ఉద్యమకారుడు, కోదాడ పట్టణానికి చెందిన బచ్చలకూరి నాగరాజు మాదిగకు రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుతో గౌరవించింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమక్షంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఉత్సవాల కమిటీ చైర్మన్ గంటా సుదర్శన్ చేతుల మీదుగా నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు. జాతి ప్రయోజనాల కోసం ఆయన చేస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామినై జాతి కోసం కృషి చేస్తున్నానని, ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. తనకు సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**▪ కోటర్కి బీర్ కి 30 నుంచి 40 రూపాయలు వసూలు ఆఫ్కారీ పోలీసులు నిర్లక్ష్యం**

అనంతగిరి ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )



అనంతగిరి మండలంలోని అన్నిగ్రామాల్లో మధ్యము బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. గుడి బడి బస్టాండ్ ప్రాంతాలనే తేడా లేకుండా బెల్ట్ షాపుల ద్వారా యదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఎక్సైజ్,పోలీస్ శాఖ కనుసన్నలోనే బెల్టు షాపుల హవా కొనసాగుతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అనంతగిరి మండలాలతోపాటు వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా రేయింబవళ్లు విక్రయాలు సాగుతున్న నియంత్రించాల్సిన అధికారులు నామమాత్రపు దాడులైన చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. అనంతగిరి మండల కేంద్రంలో వైయన్స్ మద్యం దుకాణం ఉండగా వాటికి సమాంతరంగా బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. విద్యార్థులు మహిళలు ఇబ్బంది పడుతున్నారని వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### మద్యానికి బానిస అవుతున్న యువత...

గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతుండడంతో వయస్సుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా అనంతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో మద్యం ఏరులైపారుతున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమాలకు తావిస్తోంది...

### కిరాణా కొట్టులే...బెల్టు షాపులు...

ఒకప్పుడు బెల్టు షాపులు గ్రామానికి రెండు మూడు భయం భయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్టు షాపులు అంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణా షాపుల్లోనే చాలావరకు మద్యము అమ్మకాలు నిర్వహిస్తున్నారు ఏ రాత్రి అయినా వీరికి మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో దాడుల్లో నిర్వహించే ఆబ్కారి శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన బెల్టు షాపుల్లో ఒక్కో సీసాపై రూ, 40 రూ, 50 మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు...

### సంసారంలో మద్యం చిచ్చు...

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుందని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల కనుసన్నల్లోనే బెల్ట్ షాపులు ?

మండలాల వ్యాప్తంగా ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు పోతున్నాయి. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అండదండలతో మండలాల్లో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాప్ లు తలపించే విధంగా చేస్తున్నాకానీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రభుత్వ భూమిపై పట్టా... ఇప్పుడు పంటకే అడ్డుకట్ట?

- **వాయిలి సింగారం గ్రామంలో రెవెన్యూ అధికారుల వ్యవహారంపై ఆరోపణలు**
- **ప్రభుత్వం భూమి అయితే గతంలో ఎమ్మార్వో ఎలా రిజిస్ట్రేషన్ చేశాడు**
- **శిక్ష అనుభవించేది రైతే నా ? ఎమ్మార్వో బాధితుడు కాదా.**

వాయిలి సింగారం ఏప్రిల్ 15 ( విజన్ ప్రభ )

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోన వాయిలి సింగారం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమి వ్యవహారం వివాదాస్పదంగా మారింది. సర్వే నంబర్ 8/1 లో సుమారు నాలుగు ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ, గత కొన్నేళ్ల క్రితం అప్పటి రెవెన్యూ అధికారుల ద్వారా ఒక మహిళకు రైతు పట్టా మంజూరు చేయబడినట్లు సమాచారం...ఆ మహిళ మరణించిన అనంతరం, ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు ఆమె వారసులకు కూడా పట్టాలు జారీ చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు...అయితే ఇదే అధికారులు ఇప్పుడు ఆ భూమిలో సాగు చేస్తున్న వరి పంట కోతకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి...ఒకవైపు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించిన అధికారులు, మరోవైపు పంట కోయకుండా అడ్డుకోవడం ఏ విధంగా సమంజసం అనే ప్రశ్నలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక అసలు కారణాలేమిటో తెలుసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు..ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, రైతులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## నేనెప్పుడూ ఆ విషయాన్ని నమ్ముతాను: రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు."యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతాను. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని రాజమౌళి పోస్ట్ పెట్టారు.యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. యానిమేషన్ ఫెస్టివల్ 2026కు ఎంపిక కావడంతో అభిమానులు మరోసారి సోషల్ మీడియాలో 'జై మాహిష్మతి' అంటూ సందడి చేస్తున్నారు.

## 'టాక్సిక్' అలాంటి చిత్రం కాదు..: యశ్

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లో నటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ,



ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు.జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. "నేను పదేపదే చెబుతున్నా.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయి" అని చెప్పారు.ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. "రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు" అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.




## మరింత ఆలస్యంగా 'మాతృభూమి'.. కారణమిదే!

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మాతృభూమి'. ప్రకటించిన నాటి నుంచే వార్తల్లో నిలిచిన ఈ సినిమా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రం విడుదల మరింత ఆలస్యం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదల కావాల్సి ఉంది. అయితే చిత్ర యూనిట్ దీన్ని ఇంకా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కు పంపలేదని సమాచారం. దీనివల్ల మే నెలలో కూడా ఈ సినిమా థియేటర్లలోకి రావడం కష్టమేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

దీనికి ప్రధాన కారణం సినిమాలో జరిగిన భారీ మార్పులేనని సమాచారం. భారత రక్షణ మంత్రిత్వశాఖ సూచనల మేరకు దర్శకుడు అపూర్వ లఖియా ఈ ప్రాజెక్టులో భారీస్థాయిలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే దాదాపు 40శాతం సినిమాను రీషూట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. సినిమా కథలో కొన్ని కల్పిత అంశాలను, రొమాంటిక్ సీన్లను, బ్యాక్‌స్టోరీని అదనంగా జోడించి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

రక్షణ శాఖ అభ్యర్థన మేరకు సినిమాలో ఎక్కడా చైనా పేరును నేరుగా ప్రస్తావించకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతానికి రక్షణ మంత్రిత్వ శాఖ, ఆర్మీ, సెన్సార్ బోర్డ్ గానీ ఈ కొత్త వెర్షన్‌ను ఇంకా చూడలేదు. అన్ని అనుమతులు లభించిన తర్వాతే చిత్ర బృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

## ధనుష్ సరసన 'ధురంధర్' బ్యూటీ..

## రుక్మిణి వసంత్ ప్లేస్‌లో సారా అర్జున్‌కు బంపర్ ఆఫర్!

ధనుష్ సరసన 'ధురంధర్' బ్యూటీ.. రుక్మిణి వసంత్ ప్లేస్‌లో సారా అర్జున్‌కు బంపర్ ఆఫర్!

చైల్డ్ ఆర్టిస్ట్ గా విక్రమ్ 'నాన్న' సినిమాలో తన అమాయకత్వంతో అందరినీ ఏడిపించిన సారా అర్జున్.. ఇప్పుడు వెండితెరపై సంచలనాలు సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన ఆదిత్య ధర్ భారీ యాక్షన్ ఎపిక్ 'ధురంధర్ 2' చిత్రంతో ఆమె ఒక్కసారిగా నేషనల్ స్టార్‌గా మారిపోయింది. ఈ క్రమంలోనే ఈ యువ సుందరి సౌత్ ఇండియన్ సూపర్ స్టార్ ధనుష్ సరసన కథానాయికగా ఎంపికైందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

**- రుక్మిణి వసంత్ స్థానంలో సారా?**

తమిళ దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వంలో ధనుష్ ఒక ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. మొదట ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. అయితే, ఆమె ఎన్టీఆర్--ప్రశాంత్ నీల్ భారీ ప్రాజెక్ట్‌కు డేట్స్ కేటాయించడం వల్ల డేట్ల సర్దుబాటు కుదరక ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు




తెలుస్తోంది. ఈ ఖాళీని భర్తీ చేసేందుకు మేకర్స్ ఇప్పుడు సారా అర్జున్‌ను సంప్రదించినట్లు సమాచారం. ఇది అధికారికంగా ఖరారైతే ధనుష్ - సారా కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త మేజిక్ చేయడం ఖాయం అని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

**- 'ధురంధర్ 2' సునామీ!**

సారా అర్జున్ ప్రస్తుతం 'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్ లో ఉంది. రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రం బాహుబలి, పుష్ప వంటి రికార్డులను సైతం తిరగరాసింది. ఈ సినిమాలో ఆమె రణవీర్ భార్య 'యాలినా' పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచింది. కరాచీ అండర్ వరల్డ్ నేపథ్యంలో సాగే ఈ సైకలాజికల్ వార్‌లో సారా నటనకు విమర్శకుల నుండి ప్రశంసలు దక్కాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ ఫ్రాంచైజ్ రూ. 3వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి.. బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది.

**- ధనుష్ చేతిలో క్రేజీ ప్రాజెక్టులు**

ధనుష్ ప్రస్తుతం కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా బిజీగా ఉన్నారు. అమరన్ దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ధనుష్ తన 55వ సినిమాను ప్రకటించారు. వండర్ బార్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం భారీ స్థాయిలో తెరకెక్కనుంది. మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న కారా చిత్ర ప్రమోషన్లలో ధనుష్ బిజీగా ఉన్నారు. ఇందులో జయరామ్, సురాజ్ వెంజరమూడు వంటి స్టార్ నటులు



కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ సారా అర్జున్ దూసుకుపోతోంది. ధనుష్ వంటి జాతీయ అవార్డు గ్రహీతతో ఆమె జోడీ కడితే, అది ఆమె కెరీర్‌కు మరో టర్నింగ్ పాయింట్ కానుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## లుక్కులు...క్లిక్కులూ...

చిరంజీవి కొత్త చిత్రం పూర్వ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వచ్చే నెలలోనే చిత్రీకరణ ప్రారంభం కానున్న దృష్ట్యా సోమవారం లుక్ టెస్ట్‌ని నిర్వహించారు. ఇందులో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించనుందట. ఆ రెండు కోణాల్లోనూ చిరంజీవి లుక్ ప్రత్యేకంగా ఉండేలా డిజైన్ చేసినట్టు సమాచారం. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి - బాబీ మరోసారి జట్టు కట్టి చేస్తున్న సినిమా ఇది. చిరంజీవి శైలి మాస్ అంశాలతో, యాక్షన్ ప్రధానంగా సాగనున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు సమాచారం. ఈ సినిమా కోసం సరికొత్త లుక్స్ ప్రయత్నిస్తూ, ఆ లుక్స్‌తో ఫొటో షూట్స్ చేస్తూ చిరంజీవి బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇందులో చిరంజీవి సరసన ఎవరు నటిస్తారనే విషయంపై త్వరలోనే స్పష్టత రానుంది.



## రామ్‌చరణ్ 'పెద్ది'..

## మరోసారి వాయిదా

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న 'పెద్ది' మరోసారి వాయిదా పడింది. సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 30న రిలీజ్ కావాల్సిన ఈ చిత్రాన్ని జూన్‌కు పోస్ట్‌పోన్ చేసింది.

కొత్త విడుదల తేదీని అతి త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది. "పెద్ది' సాంగ్స్, గ్లింప్స్‌పై మీ ఆదరణకు ధన్యవాదాలు. టాకీ పార్ట్ షూటింగ్ పూర్తయింది. ఒక్క పాట షూటింగ్ మిగిలి ఉంది. అవుట్‌పుట్‌తో సంతోషంగా ఉన్నాం. ఇంత గొప్ప కంటెంట్ మా చేతిలో ఉంది కాబట్టి.. దానిని మరింత బాగా ప్రెజెంట్ చేయాలనుకుంటున్నాం. అందుకే పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్‌కు సంబంధించి సాంకేతిక నిపుణులకు మరికొంత సమయం ఇవ్వడం ముఖ్యం అనుకున్నాం. మీకు బెస్ట్ థియేట్రికల్ అనుభూతి ఇవ్వడం మా బాధ్యత. దీనిని దృష్టిలో పెట్టుకుని వాయిదా వేశాం" అని 'పెద్ది' టీమ్ వివరించింది.

మార్చిలోనే రావాల్సిన ఈ మూవీ ఇంతకుముందు ఈనెల 30కు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇది. జాన్వీ కపూర్ హీరోయిన్ కాగా.. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## మరోసారి ఒకేసారి రెండు చిత్రాలతో...!



కథానాయకుడు విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రణబాలి', 'రౌడీ జనార్దన' సినిమాల్ని సమాంతరంగా ముందుకు నడిపిస్తున్నారు. ఇటీవల పెళ్లి సందడి పూర్తి కాగానే తన భార్య రష్మికతో కలిసి 'రణబాలి' సినిమా చిత్రీకరణతో బిజీ అయిపోయారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తయ్యాక, ఇదే తరహాలోనే మళ్లీ రెండు చిత్రాలతో బిజీ కానున్నారు విజయ్. 'హాయ్ నాన్న' ఫేం శౌర్యువ్ దర్శకత్వంలో సినిమా చేయడానికి విజయ్ దేవరకొండ ఇటీవలే పచ్చజెండా ఊపారు. సీనియర్ దర్శకుడు విక్రమ్ కె.కుమార్ చెప్పిన కథకూ అంగీకారం తెలిపారు. ఈ రెండు సినిమాల్నీ సమాతరంగా పూర్తి చేయాలనే ప్రణాళికలతో విజయ్ రంగంలోకి దిగుతున్నారట. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.